## 542 ధన్యులయిన పిల్లలు

రా –ముఖారి తా–త్రిపుట

వారు ధన్యు లైన పిల్లలు – భూలోకమందు – వారు ధన్యులైన పిల్లలు= కోరి విచారమును ప్రభుని – సార వాక్య మెదను బెట్టి – వారి వారి కితరులైన – వారికిని విధేయులైన ॥వారు॥

1. అన్నదమ్ములందు నెటులను – తనతోడ నాడు – చున్న యితరులందు నటులను = భిన్న మెంచ కొక్కరీతిc – దన్నుcబోలె ప్రియ మొనర్చి – తిన్నని బడియందు నేర్చు – చున్నవార లెవ్వరో ॥వారు॥
2. ఒకcడె తండ్రి యతcడు దేవుcడు – మన కందరకును – సకల సుఖములిచ్చు నెప్పుడు = అకట మన మింcకను జగడము – లాడcదగదు ప్రభుని రీతి – నొకని నొకcడు ప్రియము చేసి – యుండుద మని తలcచుచుండు ॥వారు॥
3. మంచి మేలు లనుభవింపcగc – గరుణించి దేవుc – డెంచి మనల నిచటc గూర్చెcగ = వంచనలc ద్యజించి కనిక – రించి యొకనినొకcడు మది స – హించి మంచి క్రియలతో వ – ర్తింప నిశ్చయింతు రెవరో ॥వారు॥
4. ఆకసమున నున్న దేవుcడు – మన మనసు రాక – పోక లన్ని చూచు నెప్పుడు = ఏకముగా హృదయములు వి – వేకమున వెలుంగc జేసి – ప్రాకాటముగc బ్రభుని యాజ్ఞ – గైకొనియెడి వార లెవరో ॥వారు॥

– జాన్ హే

## 543 ఆదర్శుల ననుకరించుట

రా –హిందూస్థాని ముఖారి (చాయ : సాక్ష్యమిచ్చెద) తా–జుల్వ

అనుకరించెద – నే – ననుదినమును బాలుc దేసు = ననువుగాను జ్ఞానమునం – దును వయస్సునందును దే – వుని ప్రేమను మానవుల ద – యను బెరిగిన బాలుcడేసు ॥ననుకరించెద॥

1. పరదేశంబున వసించి – పరమాత్తుని మదిc దలంచి = దురితమును జయించిన స – చ్చరింతుcడైన యోసేపు ॥ననుకరించెద॥



2. తల్లి యానతి నెరవేర్చి – తమ్ముని కష్టములc దీర్చి = యెల్లకాలముండు కీర్తి – నిల గడించిన మిర్యాము ॥ననుకరించెద॥
3. పాలు మరచినది మొదలు – ప్రభు సేవా సంపదలు = ఆలయమునc బూనిన సు – బాలకుండు సమూయేలు ॥ననుకరించెద॥
4. శత్రువులను బరిమార్చి – మిత్రులకు జయంబొనర్చి = స్తోత్రగీతములు రచించిన – సుందరుండౌ దావీదు ॥ననుకరించెద॥
5. పరులకు న్యాయంబుc దీర్పc – బ్రజలకు క్షేమంబుc గూర్పc = పరమ వివేకంబుc గోరి – ప్రభు నడిగిన సొలొమోను ॥ననుకరించెద॥
6. యజమానుని కుష్ఠుc గాంచి – స్వజనుల దేవుని గురించి = నిజ సాక్ష్య మిడి సన్మా – నించిన హెబ్రీయ బాల ॥ననుకరించెద॥
7. అపవిత్ర రాజ భోజ – నాదుల విడి దైవ పూజc = గపట మింత లేక చేసి – ఘనత నొందిన దానియేలు ॥ననుకరించెద॥
8. ప్రార్థన కూటమునc జేరి – ప్రత్యుత్తర మపుడె కోరి = సార్ధకముగc బేతురుని – సమాచార మిడిన రొదే ॥ననుకరించెద॥
9. భక్తిభయములందుc బెరిగి – బహు ప్రదేశములను దిరిగి = శక్తి కొలcది సంఘ పరి – చర్య నొనర్చిన తిమోతి ॥ననుకరించెద॥

– మల్లెల దావీదు

## 544 దేవుcడు మంచివాcడు

రా –బిలహరి తా–ఆది

దేవుcడు బలే మంచివాcడు – ధరణిని బాలించువాcడు = ఈవుల నిచ్చువా డు – నెల్లరిని గాచువాcడు ॥దేవుcడు॥

1. తండ్రి వంటివాcడు మనకు – ధరణిని బోషించువాcడు = దండ్రి ప్రియుc డు నందరికిc – దగినవాని నొసగువాcడు ॥దేవుcడు॥
2. అన్నవస్త్రములనే గాక – యన్నిcటిని నిచ్చువాcడు = మన్ననతోc బ్రోచు వాడు – మనతో నెప్పుడు మెలcగువాcడు ॥దేవుcడు॥
3. కష్టబాధలందు మనలc – గనికరముతోc గాచువాcడు = దుష్టమనసు తీసివేసి – యిష్టముతో నుండువాcడు ॥దేవుcడు॥